జగన్మాతా పాహిమాం

- వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు
- వివిధ రూపాల్లో దర్శనమిచ్చిన అమ్మవారు

దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లా కేంద్రాలతో పాటు ఆయా జిల్లాల్లోని పలు గ్రామాల ఆలయాల్లో, మండపాల్లో అమ్మవారు శుక్రవారం వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని గాజులు, నిమ్మకాయలు, పట్టువస్త్రాలతో అలంకరించి, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, మహామంగళ హారతి, హోమం, పసుపు, కుంకుమార్చన నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

- నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, అక్టోబర్ 4

అయిజ : బాలాత్రిపుర సుందరి దేవీ అలంకరణలో కాళికాదేవి

మల్దకల్ : కన్యకాపరమేశ్వరి ఆలయంలో వరలక్ష్మిదేవీగా అమ్మవారు

పెబ్బేరులో గాయత్రీదేవీగా దర్శనమిచ్చిన అమ్మవారు

మదనాపురం : పెద్ద అమ్మవారిశాలలో గాయత్రిదేవి అలంకరణలో అమ్మవారు

వనపర్తి టౌన్ : అయ్యప్పస్వామి ఆలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న దృశ్యం

గద్వాలటౌన్ : శ్రీ తాయమ్మ ఆలయంలో ధనలక్ష్మిగా అమ్మవారు

ఖిల్లాఘణపురం : ఉప్పరిపల్లిలో గాయత్రిదేవీగా అమ్మవారు

పాన్‌గల్‌లో గాయత్రిదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు

వడ్డేపల్లి : రూ.50లక్షలతో మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు

గద్వాల : రూ.51లక్షలతో ధనలక్ష్మిగా తాయమ్మ అమ్మవారు

ధనలక్ష్మి అలంకరణలో మంచాలమ్మ

మంత్రాలయం, అక్టోబర్ 4 : మంత్రాలయంలోని రాఘవేంద్రస్వామి మఠంలో గ్రామ దేవత మంచాలమ్మ ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం రెండోరోజు దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గ్రామ దేవత మంచాలమ్మకు తుంగభద్రా నదీ జలాలతో అభిషేకించి కుంకుమార్చన నిర్వహించారు. కరెన్సీ నోట్లతో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి సుభుదేంద్ర తీర్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీమఠం అధికారులు, పండితులు, భక్తులు పాల్గొన్నారు.

మంత్రాలయంలో ధనలక్ష్మి అలంకరణలో అమ్మవారు

పెద్దమందడి : కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

గోపాల్‌పేట : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న పార్టీ నాయకులు

ఖిల్లాలో మాజీ మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

ఘనంగా మాజీ మంత్రి పుట్టిన రోజు వేడుకలు

- ఆయా గ్రామాల్లో రక్తదాన శిబిరాలు, రోగులకు పండ్లు పంపిణీ

వనపర్తి టౌన్, అక్టోబర్ 4 : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా మాజీ మంత్రి స్వగృహంలో కేక్‌కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అక్కడి నుంచి జిల్లా దవాఖానకు వెళ్లి రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని పలు ఆలయాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించి నిరంజన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ యూత్, నాగవరం శ్రేణులు వేర్వేరుగా రక్తదాన శిబిరాలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, పట్టణాధ్యక్షుడు రమేశ్‌గౌడ్‌లు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్‌కు కుడి భుజంగా నిలిచారని, వనపర్తి అభివృద్ధిని అగ్రభాగాన నిలిపిన ఘనత నిరంజన్‌రెడ్డికి దక్కిందన్నారు. అభివృద్ధి ప్రధాత , రైతుబాంధవుడు మాజీ మంత్రి నిరంజనుడి పుట్టిన రోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో మీడియా కన్వీనర్ ఆశోక్, గిరి, విజయ్‌కుమార్, కురుమూర్తి, మాణిక్యం, ధర్మనాయక్, అజ్జల్, జమీల్, ఇమ్రాన్, దానియేలు, రమేశ్, మధులత, ఖాదర్, సుధాకర్, చెన్నారెడ్డి, రవి, వెంకటేశ్‌గౌడ్, మోహన్, ప్రవీణ్, రాజేశ్ పాల్గొన్నారు.

వనపర్తి టౌన్ : రక్తదానం చేస్తున్న బీఆర్ఎస్ యువ నేతలు

పెబ్బేరులో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

పెబ్బేరులో..

పెబ్బేరు, అక్టోబర్ 4 : పెబ్బేరు మండలంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు రాములు, మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, నాయకులు వెంకటేశ్, ఎల్లారెడ్డి, మధు, విశ్వరూపం, మజీద్, ఎల్లయ్య, వెంకటన్నగౌడ్, శాంతయ్య, వేణు, మొగిలయ్య పాల్గొన్నారు.

పెద్దమందడిలో..

పెద్దమందడి, అక్టోబర్ 4 : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచారు. నిరంజన్‌రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని బీఆర్ఎస్ శ్రేణులు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు రమేశ్, అధికార ప్రతినిధి కురుమూర్తి, పురుషోత్తంరెడ్డి, రాములు, నాగభూషణం, వెంకటన్న, ఆంజనేయులు, కొండన్న, సత్యం, మొగిలయ్య, నర్సింహులు, వెంకటస్వామి, విష్ణు, ఉన్నారు.

ఖిల్లాఘణపురంలో..

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 4 : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య, మాజీ జెడ్పీటీసీ సామ్యనాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బాల్‌రెడ్డి, నాయకులు పెద్ద ఆంజనేయులుగౌడ్, చిన్న ఆంజనేయులుగౌడ్, మన్నెంగౌడ్, రాఘవేందర్‌రెడ్డి, కృష్ణయ్యగౌడ్, సత్యం, బుచ్చిబాబుగౌడ్, రామన్‌గౌడ్, శరత్, రాములు, సింగోటం, నరేందర్, కురుమయ్య, శ్రీను, పెద్ద చెన్నయ్య, యాదయ్య, చెన్నయ్య, శేఖర్ ఉన్నారు.

గోపాల్‌పేటలో..

గోపాల్‌పేట, అక్టోబర్ 4 : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు బాల్‌రాజు ఆధ్వర్యంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి పంచారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ హర్యానాయక్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు తిరుపతియాదవ్, నాయకులు మన్యెం నాయక్, రాజేశ్‌గౌడ్, శివకుమార్, గోపాల్, రవి, రాజు, వెంకటేశ్, గోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, లాలు, ఈశ్వర్, వెంకటస్వామి, శంకరయ్య, నాగరాజు, లక్ష్మయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రసాద్ స్కీం సేవలను త్వరలో అమలు చేస్తాం

పూజలు చేస్తున్న ఎంపీ డీకే అరుణ

అలంపూర్, అక్టోబర్ 4 : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రసాద్ స్కీం సేవలను త్వరలో అమలు చేసి భక్తుల అసౌకర్యాలను ఏర్పాటు చేస్తామని ఎంపీ డీకే అరుణ అన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం అలంపూర్ జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఎంపీ దర్శించుకొని యాగశాలలో ప్రత్యేక హోమాలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అలాగే జోగుళాంబ హాల్ట్ వద్ద కొనసాగుతున్న రైల్వే ప్లాట ఫాం ఎత్తు పెంచే పనులను ఎంపీ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు.

హంసవాహనంపై శ్రీవారు

అయిజ, అక్టోబర్ 4 : పట్టణానికి సమీపంలోని స్వయంభూ కట్టకింద తిమ్మప్ప స్వామి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శ్రీవారు హంసవాహనంపై విహరించి భక్తులను ఆశీర్వదించారు. శుక్రవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత హంసవాహనంపై సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భాజా భజంత్రీలు, మేళాతాళాలు, భక్తుల గోవింద నామస్మరణలు, చిన్నారుల కోలాటాల నడుమ శ్రీవారు హంసవాహనంపై ఊరేగారు. అలాగే మండలంలోని రాజాపురం గ్రామంలో స్వయంభూ గుంటి రంగనాథ స్వామి ఆలయంలో శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత గుంటి రంగనాథుడు పల్లకీలో ఊరేగి భక్తులను అనుగ్రహించారు.

ధ్రువపత్రాల పరిశీలనకు నేడు ఆఖరు

గద్వాలటౌన్, అక్టోబర్ 4 : డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన శనివారంతో ముగుస్తుందని డీఈవో రవీందర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కాబట్టి ఇంతవరకు ధ్రువపత్రాల పరిశీలనకు రాని అభ్యర్థులు చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరిశీలనకు వచ్చే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లతో పాటు రెండు సెట్ల జిరాక్స్ కాపీలను తప్పనిసరి వెంట తెచ్చుకోవాలని సూచించారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

మల్దకల్, అక్టోబర్ 4 : మండల కేంద్రంలోని వాల్మీకి ఆలయం ఎదుట సంత బజార్‌లో గల స్థలంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళానాని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల నాయకుడు శేఖర్ శుక్రవారం తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశానికి జిల్లా నాయకుడు బాసుహనుమంతు నాయుడుతోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పెండింగ్ డీఏను చెల్లించాలి

వనపర్తిటౌన్, అక్టోబర్ 4 : ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న పెండింగ్‌లో ఉన్న డీఏలను ఏరియర్స్‌తో సహా కలిపి దసరా పండుగలోగా చెల్లించాలని తపస్ సంఘం జిల్లా అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని చెప్పారు.

31 పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు సిద్ధం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

వనపర్తి టౌన్, అక్టోబర్ 4 : వనపర్తి జిల్లాలో 31 కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శుక్రవారం వివిధ శాఖల అధికారులతో ఆయన మాట్లాడుతూ స్పెషల్ సమ్మర్ డివిజన్ 2025 లో భాగంగా జిల్లాలో పెరుగుతున్న ఓటర్ల దృష్ట్యా ప్రతి ఓటరు నుంచి రెండు కిలోమీటర్లకు ఎక్కువ దూరంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించి 31 కొత్త పోలింగ్ కేంద్రాలు, 6 లోకేషన్ల మార్పునకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. వనపర్తి నియోజకవర్గంలో 20, దేవరకద్రలో 4, మక్తల్ నియోజకవర్గంలో 1, కొల్లాపూర్ నియోజకవర్గంలో 6 పోలింగ్ కేంద్రాలు కొత్తగా ఏర్పాటుకు ప్రతిపాదనలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కొత్త పోలింగ్ కేంద్రాలు స్థలం మార్పు ఉంటే గూగుల్ ఎర్త్ చిత్రపటం ద్వారా అధికారులకు వివరించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్థానికంగా ఉన్న పార్టీ ప్రతినిధులతో చర్చించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

షుగర్ పరీక్షలు నిర్వహించాలి

30 సంవత్సరాల వయస్సు పైబడిన ప్రతి ఒక్కరికీ ర్యాండమ్ బ్లడ్ షుగర్ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్యసిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం అప్పాయిపల్లిలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో పైలట్ ప్రాజెక్టుగా అప్పాయిపల్లిలో నిర్వహిస్తున్న డయాబెటిస్ వైద్య పరీక్షల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ప్రసుతం పైలట్ ప్రాజెక్టుగా ఒకే గ్రామాన్ని తీసుకున్నప్పటికీ త్వరలో 100 గ్రామాల్లో డయాబెటిస్ పరీక్షలు ప్రారంభించి సరైన మందులు ఉచితంగా అందించాలని సహాయ వైద్యాధికారి సాయినాథ్‌రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, ఎమ్మార్వో, ఎంపీడీవో రమేశ్‌రెడ్డి, రాఘవ, ప్రొగ్రాం అధికారి రాంచందర్‌రావు, పరిమళ, ఆర్డీవో పద్మావతి, సూపరింటెండెంట్ కిషన్‌నాయక్, వివిధ పార్టీల నాయకులు వేణాచారి, జమిల్, కుమారస్వామి, జబ్బార్ ఉన్నారు.

కొనసాగుతున్న కుటుంబ సర్వే

వనపర్తి టౌన్ : ఇంటింట కుటుంబ సర్వే చేస్తున్న అధికారులు

వనపర్తి టౌన్, అక్టోబర్ 4 : జిల్లాలో తెలంగాణ కుటుంబ గుర్తింపు కార్డు సర్వే శుక్రవారం కొనసాగింది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా వనపర్తి మండలం అంజనగిరి గ్రామం, వనపర్తి మున్సిపాలిటీ 10వ వార్డులో కుటుంబ వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ఈ సర్వేలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఇతర శాఖల అధికారులు పాల్గొని పరిశీలించారు. నమోదు వివరాలను ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మున్సిపల్ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

అయిజలో..

అయిజ, అక్టోబర్ 4 : పట్టణంలోని మూడో వార్డులో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే కొనసాగుతున్నది. 178 కుటుంబాలకు గానూ శుక్రవారం వరకు 115 కుటుంబాలను సర్వే చేసినట్లు ఆర్డీవో రాంచందర్ తెలిపారు. తాసీల్దార్ జ్యోతి, కమిషనర్ లక్ష్మారెడ్డి పర్యవేక్షణలో నాలుగు బృందాలు ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్నారని ఆర్డీవో పేర్కొన్నారు. ఈనెల 7వ తేదీ నాటికి ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. 178 కుటుంబాలతోపాటు వార్డులో అదనంగా ఉన్న కుటుంబాలను సర్వే చేసి, ప్రభుత్వానికి పంపుతామని ఆర్డీవో చెప్పారు. సర్వేలో మున్సిపల్, రెవెన్యూ, డీలర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **MOHD OMER QUADRI** S/o **MOHAMMAD ABDUL AKBAR HUSSAN** H.No:19-61/1, Maruthinagar Colony, Achampet, Nagarkurnool Dist.,I have changed my name from **MOHD OMER QUADRI** vide affidavit date 04-10-2024 before Rajendher Advocate & Notary, Achampet.

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

గద్వాల, అక్టోబర్ 4 : రైతులు పండించిన పత్తిని సజావుగా కొనుగోలు చేసే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంతోష్ సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాల్‌లో పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికతో పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైనా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 1.29లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారన్నారు. ఎకరాకు 10క్వింటాళ్ల చొప్పున సుమారు 12.91లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. ఇందుకు గానూ అలంపూర్‌లో ఓ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. రైతులు వారు పండించిన పత్తికి మద్దతు ధర అందాలంటే తేమ శాతం 8-12ఉండేటట్లు చూసుకోవాలని, నాణ్యమైనా మేలు రకం పత్తికి కనీస మద్దతు ధర రూ.7,521కాగా, మామూలు పత్తికి రూ.7,121 చొప్పున చెల్లించాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, వ్యవసాయశాఖ అధికారి సక్రియనాయక్, సీసీఐ అధికారి రోహన్‌దూబే, అధికారులు పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలట్ ప్రాజెక్ట్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం డిజిటల్ ఫ్యామిలీ కార్డుల కోసం పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలో ఎంపికైనా గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో కొనసాగుతున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ పరిశీలించారు. గద్వాల నియోజకవర్గంలో ఐదు బృందాలతో కుటుంబాల ఆధారంగా సర్వే జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. డిజిటల్ కుటుంబ సర్వే సోమవారం నాటికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి కుటుంబం సర్వేలో భాగం కావాలని ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఇతర జిల్లాల వారు ఉంటే వారికి సర్వే ఒకే స్థానంలో జరగాలని, ఇతర రాష్ట్రాల వ్యక్తులను సర్వే ప్రక్రియలో పరిగణలోకి తీసుకోకూడదన్నారు. ప్రజలు అందుబాటులో ఉండి సర్వేకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఎస్‌డీసీ శ్రీనివాసరావు, తాసీల్దార్ మల్లికార్జున, సర్వే సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధికి కృషిచేస్తా

అలంపూర్, అక్టోబర్ 4 : ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన పాలక మండలి చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాల నూతన పాలక మండలి శుక్రవారం కొలువుదీరింది. దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ఈవో పురేందర్‌కుమార్ అధ్యక్షతన పాలక మండలి సభ్యులు జోగుళాంబ ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. అంతకుముందు ఆలయ చైర్మన్ చాంబర్‌లో పాలక మండలి సభ్యులు నాగేశ్వర్‌రెడ్డిని ఏకగ్రీవంగా పాలక మండలి కమిటీ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. అనంతరం పట్టణంలోని బీఆర్ఎస్ ఫంక్షన్‌హాల్‌లో అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అలంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, టెలీ కమ్యూనికేషన్ అడ్వైజరీ మెంబర్ అలంపూర్ ఇస్మాయిల్ , నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.